

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఏ జె ఆర్

వలిగొండ నవంబర్ 06 (ప్రజాజ్యోతి న్యూస్)

వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వేముల ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి అండగా నిలుస్తూ ఏజే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,వారికి ఇద్దరు చిన్న పిల్లలు,ఈ కష్ట సమయంలో వారికి కొంతైనా అండగా నిలవాలనే ఉద్దేశంతో 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

వివరాలు 2లో

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 07 నవంబర్ 2026 పేజీలు:13

మానవ సేవలో సెంట్ మేరీస్ అభినందనీయం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- రిహాబిలిటేషన్ కేంద్రాన్ని సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

- ఆధునిక సదుపాయాలపై ప్రశంసలు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి)

మానవ సేవే లక్ష్యంగా పునరావాస రంగంలో సెంట్ మేరీస్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి మండలం దేశముఖి గ్రామంలోని సెంట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూని వర్సిటీని ఆయన సందర్శించారు. మధ్యాహ్నం హెలికాప్టర్ ద్వారా కళాశాలకు చేరుకున్న మంత్రికి సంస్థ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.





- మిగతా 2 లో..

నిర్దేశిత రేట్లకు విక్రయించే 'ప్రభుత్వ సన్న బియ్యం' షాప్ లెట్ ' ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే లు

- ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు కేజీ రూ.66 కే విక్రయం

- ఎల్ నినో ముగిసే వరకు కొనసాగింపు

- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, నవంబర్ 06,(ప్రజాజ్యోతి):

ఎల్ నినో నేపథ్యంలో నిత్యావసర సరుకుల ధరలు ప్రత్యేకించి బియ్యం ధరలను నియంత్రించి అమ్మాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా, మిర్యాలగూడలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు బియ్యం అమ్మేందుకు ఔట్ లెట్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం అయన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్)తో కలిసి మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనం లో ఏర్పాటు చేసిన ప్రభుత్వం నిర్దేశించిన ధరల బియ్యం ఔట్ లెట్ ను ప్రారంభించారు.





- మిగతా 2 లో..

కోదాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం

- అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- యూజీడీ, నూతన మున్సిపల్ భవన నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్ష- ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి



కోదాడ టౌన్,నవంబర్ 6(ప్రజా జ్యోతి):

?కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు.

- మిగతా 2 లో..

మానవ సేవలో సెంట్ మేరీస్ అభినందనీయం

మొదటిపేజీ తరువాయి



అనంతరం రిహాబిలిటేషన్ కేంద్రాన్ని సందర్శించిన మంత్రి అక్కడ రూపొందిస్తున్న వివిధ వస్తువులను పరిశీలించారు. పునరావాసం కోసం అనుసరిస్తున్న ప్రత్యేక విధానాలు, ఆధునిక పరికరాలు, చికిత్సా సదుపాయాలు, వివిధ ల్యాబ్‌లను ఆసక్తిగా తిలకించారు. కేంద్రంలో అందిస్తున్న సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పునరావాస ప్రక్రియలో అనుసరిస్తున్న పద్ధతులపై నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తదనంతరం సంస్థ యాజమాన్యంతో సమావేశమైన మంత్రి పునరావాస రంగంలో సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు, సేవల విస్తరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మానవ సమాజానికి ఎంతో అవసరమైన పునరావాస సేవల కోసం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా సెంట్ మేరీస్ కేంద్రాన్ని తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. పునరావాసం అవసరమైన వారికి ఆధునిక



సదుపాయాలతో సేవలందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసం నింపేందుకు ఇలాంటి సంస్థలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సెంట్ మేరీస్ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులు కేవీకే రావు, సీఈవో శ్రీహర్ష, సీఓఓ ఇందిరా అపర్ణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్దేశిత రేట్లకు విక్రయించే 'ప్రభుత్వ సన్న బియ్యం ఔట్ లెట్ ' ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే లు

మొదటిపేజీ తరువాయి



అనంతరం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బియ్యం ధరల నియంత్రణలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రభుత్వం సూచించిన ధరలకే ప్రజలకు బియ్యాన్నిఅందుబాటులో తెచ్చేందుకు ముందుకు రావడం పట్ల అభినందించారు . నిర్దేశించిన ధరలతో ఏర్పాటుచేసిన బియ్యం అవుట్లెట్లు ఎల్ నినో ముగిసే వరకు కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి పేదవాడికి బియ్యం అందుబాటులో ఉండాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం బియ్యం ధరలనునిర్దేశించిందని , ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు కేజీ 66 రూపాయలకు బియ్యం అమ్మే విధంగా ఔట్లెట్లు ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనేమొదటిసారిగా మిర్యాలగూడలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు బియ్యం అవుట్ లెట్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. పేద ప్రజలను ఆదుకునేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన దగ్గరకు రావాలని తెలిపారు.రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే పేద, మధ్యతరగతి, ఉన్నత తరగతులకుటుంబాలకు బియ్యం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఎవరు ఎంత బియ్యం కోరిన, ఎన్ని లారీలు కావాలన్నా సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.రైస్ మిల్లర్ల సంఘం కార్యదర్శి బాబి మాట్లాడారు.వారి వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణారెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కోదాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి



శుక్రవారం కోదాడలోని క్యాంపు కార్యాలయంలో మున్సిపల్, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి పట్టణంలో జరుగుతున్న వివిధ సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి పనులపై ఆమె ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా పట్టణంలో శరవేగంగా కొనసాగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, నిర్మాణంలో ఉన్న నూతన మున్సిపల్ కార్యాలయ భవన ప్రాజెక్టు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనుల ప్రస్తుత స్థితిగతులు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సాంకేతిక, ఇతర సమస్యలపై సమగ్రంగా చర్చించారు.??సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ,పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను సునిశిత ప్రణాళికతో చేపట్టాలని, తవ్వకాల వల్ల ప్రజల రాకపోకలకు ఎలాంటి అవరోధం లేదా ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలలో ఎలాంటి రాజీ పడకూడదని, నిర్ణీత కాలపరిమితిలోనే పనులన్నీ పూర్తి కావలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.?నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల వేగానికి అడ్డంకిగా మారిన సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. ప్రజా నిధులు సద్వినియోగం అయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

మంత్రి ఉత్తమ్ సహకారంతో ప్రగతి పథం

?రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సంపూర్ణ సహకారంతో కోదాడ పట్టణ రూపురేఖలను మారుస్తూ, దీనిని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యల ప్రాధాన్యత ఆధారంగా మౌలిక వసతులను కల్పించేందుకు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు.?ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్, రమాదేవి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఏ జె ఆర్

మొదటిపేజీ తరువాయి

ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే ఏజేఆర్ ఫౌండేషన్ లక్ష్యం మానవత్వంతో చేసే చిన్న సహాయం కూడా బాధిత కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇస్తుంది.ఈ కార్యక్రమంలో ఏజేఆర్ సభ్యులు, గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఆల్ ఇండియా కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల జయప్రదం చేయాలి

- ఆలేరు మండల కేంద్రంలో సిపిఎం బైక్ ర్యాలీ

- నవంబర్ ,15న లక్ష మందిరైతులుతో బహిరంగ సభ

- దూపటి వెంకటేశ్ సిపిఎం మండల కార్యదర్శి

ఆలేరు నవంబర్ 6 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శుక్ర వారం రోజున ఏఐకే ఎస్ 36 మహాసభలను జయప్రదం కోరుతూ,, సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన సభలో పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల



పురిటి గడ్డ అయిన నల్లగొండ పట్టణంలో నవంబర్ 15 నుండి 18 వరకు జరిగే అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు నిర్వహిస్తామన్నారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందని దీనికి వేలాది మంది రైతులు వ్యవసాయ కూలీలు పేదలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, జాతీయోద్యమ స్ఫూర్తితో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా 1936లో ఏర్పడిన అఖిల భారత కిసాన్ సభ నేటికీ 90 ఏళ్లు పూర్తి చేసుకుందని ఈ కాలంలో అనేక రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించి తెలంగాణలో మహత్తర సాయుధ రైతాంగ పోరాటాన్ని, బెంగాల్లో తేభాగా, కేరళలో పున్న ప్రవాయిలార్ , మహారాష్ట్రలో వరలి ఆదివాసుల పోరాటం, ఇటీవల నాసిక్ మహారాష్ట్ర రైతాంగ ఉద్యమాలు, రాజస్థాన్లో, తమిళనాడు ఢిల్లీలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 750 మంది రైతుల బలిదానం చేసి పోరాడి నల్ల చట్టాలను వెనక్కి కొట్టి నటువంటి ఘనమైన చరిత్ర కలిగిన రైతు సంఘం మహాసభలు చారిత్రాత్మకమైన తెలంగాణలోని నల్లగొండలో జరుగుతున్నాయని తెలిపారు. కనీస మద్దతు ధరలు చట్టం చేయాలని రైతులకు రుణ విమోచన చట్టం చేయాలని, రైతు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని , మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విద్య సవరణ చట్టాన్ని ఉపసంహరించు కోవాలని, 50 ఏళ్లు నిండిన వ్యవ సాయ కూలీలకు, పేద, మధ్య తరగతి రైతులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పత్తి వంట నూనెల దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించాలని, సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయాలని, స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని , కనీస మద్దతు ధరల చట్టం చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని మహాసభలో 29 రాష్ట్రాలకు సంబంధించిన రైతు ఉద్యమంలో అనేక



అనుభవాలు పండిన కాకలు తీరిన రైతు ఉద్యమ నాయకులు పాల్గొని భవిష్యత్తు కార్యాచరణను దశ దిశను నిర్దేశించనున్నాయని పేర్కొన్నారు. స్థానిక పార్టీ. కార్యాలయం నుండి ప్రారంభమైనటువంటి బైక్ ర్యాలీ దుర్గమ్మ గుడి వరకు, బస్టాండ్ మీదుగా గేట్ వరకు అక్కడి నుండి అంబేద్కర్ విగ్రహం వద్ద బైక్ ర్యాలీ ముగింపు సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సూదగాని సత్య రాజయ్య,నల్ల మాస తులసయ్య, పిక్క గణేష్, సంగీరాజు, చౌడ బోయిన యాదగిరి, పాక్స్ డైరెక్టర్ బొమ్మ కంటి లక్ష్మి నారాయణ, మిట్ట శంకరయ్య,పొన్నాల లక్ష్మయ్య, కొండం సుధాకర రెడ్డి , కాల్వ శ్రీనివాస్ రెడ్డి గ్యార భాస్కర్, మధ్య బోయిన ఉప్పలయ్య, నిడిగొండ వాలి, బ్రహ్మ చారి, దండు ఐలయ్య, ఎరుకల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

దూడలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

ఆలేరు నవంబర్ 6 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో శుక్రవారం పశువైద్యాధికారి డాక్టర్ చైతన్య , గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు , దూడలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 65 దూడలకు నట్టాల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక పశు గణాంక అధికారి క్రాంతి రేఖ, ఉప సర్పంచ్ ఇస్తారీ, వడ్ల స్వామి, చౌడబోయిన ఉపేందర్ ,నాగరాజు ,ఆంజనేయులు ,కనకయ్య, దేవయ్య ,రాజు , గోపాల మిత్రులు స్వామి అశోక్ సుధాకర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి - డా,సూర్యనారాయణ రెడ్డి

భువనగిరి,నవంబర్ 6 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని జీనియస్ పాఠశాల లొ 14, నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా క్రీడలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జాగృతి విద్య సంస్థ ల అధినేత జీనియస్ పాఠశాల కరెస్పండెంట్ ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలనిడా,బి సూర్య నారాయణ రెడ్డి అన్నారు14 నవంబర్ బాలల దినోత్సవం పురస్క రించుకొని శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన క్రీడా పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో మానసిక ప్రశాంతతతో పాటు ఏకాగ్రత పెంపుం దుతుందని అన్నారు.ప్రతి విద్యార్థి ప్రతిరోజు ఏదో ఒక క్రీడల్లో పాల్గొనడం వల్ల మనసుకు ఉల్లాసంతో పాటు,శారీరక అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి సుచరిత ఏవో జి,రవి పీఈటీలు,కే,శ్రీకాంత్ కే కృష్ణ కే,మౌనిష జి,వనజ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.





గిట్టుబాటు ధర కల్పించాలంటూ... రోడ్డెక్కిన రైతన్న

కోదాడ -జడ్చర్ల రహదారి పై నిరసన

మిర్యాలగూడ, నవంబర్ 06,(ప్రజాజ్యోతి):



ఆరుగాలం శ్రమించి..ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి మిల్లలకు తీసుకొచ్చిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించక పోవడం తో ఆగ్రహించిన రైతంగం రోడ్డెక్కి నిరసన చేపట్టిన కార్యక్రమం శుక్రవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ వద్ద జరిగింది. ఎల్ నినో ప్రభావంతో సక్రమంగా సాగునీరు లేకపోయినా, పరిస్థితులు అనుకూలించకపోయినా రైతులు ఎంతో



శ్రమకోర్చి సన్నధాన్యం పండించి తీసుకువస్తే క్వింటాకు 3,500 మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపిస్తూ పలు గ్రామాలకు చెందిన రైతులు కోదాడ – జడ్చర్ల హైవేపై నిరసనకు దిగారు. బహిరంగ మార్కెట్లో ఎల్ నినో సాకుతో బియ్యానికి అమాంతం రేట్లు పెంచిన మిల్లర్లు, మొదట క్వింటాకు 4,000లకు పైగా ధర చెల్లించారని, ధాన్యం ఎక్కువ రావడం తో మిల్లర్లు సిండికేట్ గా మారి రైతుల ధాన్యానికి మాత్రం గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. తమ ధాన్యానికి క్వింటా కు 4 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల ధర్నాతో కోదాడ – జడ్చర్ల రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రైతులకు నచ్చ చెప్పారు. మిల్లర్లు మద్దతు ధర కల్పించేందుకు సానుకూలంగా స్పందించడంతో రైతులు ఆందోళన విరమించారు.

పెసర,మినుము సాగుతో రైతులకు మేలు

- శాస్త్రవేత్తలు చంద్రశేఖర్,శివ ప్రసాద్

గరిడేపల్లి,నవంబర్ 06 (ప్రజా జ్యోతి):



పెసర,మినుము వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు తక్కువ నీటి వనరులతో అధిక దిగుబడులు,లాభాలు పొందవచ్చని వ్యవసాయ శాస్త్ర వేత్తలు చంద్ర శేఖర్, శివప్రసాద్ సూచించారు.శుక్ర వారం సూర్యా పేట జిల్లా గరిడేపల్లి రైతు వేదిక లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగా ణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వ ర్యంలో హుజూర్‌నగర్ వ్యవసాయ కళా శాల,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు 'రైతు పొలాల్లో ఆవిష్కరణ లు' కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పెసర,మినుము విత్తన కిట్లతో పాటు నత్రజనిని స్థిరీకరించే సూక్ష్మజీవు ల మిశ్రమాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ సూక్ష్మజీవుల మిశ్రమాన్ని వినియోగించ డం వల్ల నేలలో నత్రజని స్థిరీకరణ జరిగి యూరియా వంటి రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని,భూసారం మెరుగు పడుతుందని వివరించారు. పంట మార్పిడి విధానాన్ని పాటించడం వల్ల తదుపరి పంటలో కలుపు మొక్కలు చీడ పీడల ఉధృతి



తగ్గుతుందని తెలిపారు.రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించి పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచిం చారు.ప్రస్తుత ఎల్ నినో పరిస్థితులకు అనుగుణంగా నీటి ఎద్దడిని తట్టుకునే పంటలను సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.ప్రీతమ్ కుమార్,క్లస్టర్ వ్యవ సాయ విస్తరణ అధికారులు శిరీష, సంధ్య,రైతులు నలబోలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు విద్యుత్ ఏఈగా మణికంఠ

ఆలేరు నవంబర్ 6 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి విద్యుత్ ఏ ఈ గా మణికంఠ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు పట్టణంతోపాటు గ్రామాలలో ఏ విద్యుత్ సమస్య ఉన్న తమకు తెలియజేయాలన్నారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్య రాకుండా చూసుకుంటానన్నారు.



వీబీజీరామ్జీ పథకం పనులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- వాయిలసింగవరం గ్రామంలో వీబీజీరామ్జీ పథకం పనుల పరిశీలన....

- గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు

అనంతగిరి, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):

అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో వీబీజీరామ్జీ పథకం పనులను శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకారం పనులు చేయాలని సగటు కూలీ 308 రూపాయలు పొందాలని ఆయన కూలీలకు సూచించారు. ఎల్ నినో ప్రభావం వలనఅనంతగిరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినందువలనపని దినాలను 100 రోజులనుండి 125 రోజులకు పెంచడం జరిగిందని తెలిపారు.అలాగే వీబీజీరామ్జీ పథకంలో పశువులకు పశుగ్రాసం పెంచుకొనుటకు ఆసక్తి ఉన్న రైతులు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.అలాగే ఉమ్మడి జాబ్ కార్డులో ఉండి వివాహం అయిన వారు కొత్త జాబ్ కార్డుల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

గ్రామ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇట్టి కార్యక్రమంలో గ్రామ వీబీజీరామ్జీ పథకం సీనియర్ మేట్ చింతా సునిత, మాజీ 6వ వార్డు సభ్యురాలు కొల్లు స్వప్న ,మేట్లు కొల్లు సుబ్బారావు, గడ్డం వీరబాబు చవ్వా త్రివేణి మరియు కూలీలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలనలోనే సొంతింటి కల సాకారం

- నిరుపేద కుటుంబాల్లో ఆనందం నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



హాలియా, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):

ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కళ కాంగ్రెస్ పాలనలోనే నెరవేరుతోందని ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. సొంతిల్లు అనేది ప్రతి పేద కుటుంబం ఎన్నో ఏళ్లుగా కంటున్న కల అని,ఆ కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకం వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతోందని పేర్కొన్నారు.శుక్రవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు జంగాల కాలనీకి చెందిన కొండపల్లి శివ--సరిత దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహాన్ని ప్రారంభించి,గృహ యజమానులైన శివ--సరిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ,ఆర్థిక ఇబ్బందులతో సొంతింటి నిర్మాణానికి నోచుకోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.సొంతింటి కల నెరవేరినప్పుడు ఆ కుటుంబంలో కలిగే ఆనందం వెలకట్టలేనిదని, పేదల సంక్షేమం,వారి జీవన ప్రమాణాల మెరుగుదలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,బంధువులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి!



- రైతులు తక్కువ నీటితో సాగయ్యే పంటలను పండించాలి- వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.సరిత

హాలియా,నవంబర్ 6(ప్రజా జ్యోతి)

వాతావరణ పరిస్థితులు,ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రానున్న రోజుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని,వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని హాలియా వ్యవసాయ సంచాలకులు ఎం. సరిత సూచించారు.ఈ నేపథ్యంలో శుక్రవారం అనుముల మండల పరిధిలోని పలు విత్తన విక్రయ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణాల్లో అందుబాటులో ఉన్న విత్తన నిల్వలు,వివిధ రకాల విత్తనాల వివరాలను పరిశీలించారు.ఎల్నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని విత్తన డీలర్లకు సూచించారు.ముఖ్యంగా పెసర, మినుము,కంది,జొన్న వంటి తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటల విత్తనాలను రైతుల అవసరాలకు అనుగుణంగా తగినంత పరిమాణంలో ముందుగానే అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.రైతులకు అవసరమైన విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ వద్ద అందుబాటులో ఉన్న నీటి వనరులు,భూసారం, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని వెంకన్న కోరారు.నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. పంటల ఎంపిక, సాగు విధానాల విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించి లాభదాయకమైన సాగు చేపట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి యం. వెంకన్న సహాయ సంచాలకులు, విత్తన దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం క్షేమం కోసం మృత్యుంజయ హోమం

నల్లగొండ నవంబర్ 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం రెండు వేర్వేరు ప్రమాదాల నుంచి సురక్షితంగా బయటపడటంతో ఆయన ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరు కుంటూ కేతేపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కంప సాటి శ్రీనివాస్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేతేపల్లి మండలం ఉప్పలపహాడ్ సమీపంలోని ప్రసిద్ధ బంగారు మైసమ్మ ఆలయంలో మృత్యుంజయ హోమం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కిషన్ కు సిఐటీయు నాయకుల సంతాపం



చిట్యాల నవంబర్ 6 ప్రజాజ్యోతి

చిట్యాల మున్సిపల్ వర్కర్ గా పనిచేస్తున్న మీసాల కిషన్ (52) అకాల మరణం పట్ల సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం తమ పని ముగించుకుని ఇంటికి వెళ్ళిన కిషన్ ఆకస్మాత్తుగా కింద పడిపోగా హుటాహుటిన నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తీసుకుపోయినా మృతి చెందడం బాధాకరం అని అన్నారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ నెల పదిహేను రోజుల వ్యవధిలోనే ముగ్గురు మున్సిపల్ కార్మికులలు వివిధ కారణాలతో చనిపోవడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.కిషన్ కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు అని తెలిపారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) నాయకులు పాల లక్ష్మయ్య,జన్నపాల జ్యోతి, బాకీ అండాలు, మేడి శోభ,జిట్ట నరేష్, రుద్రవరం నర్సింహా, మల్లేష్, అండాలు,పద్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గురి చూసి కొట్టాడు.. పవన్ పతకం పట్టాడు

- షూటింగ్‌లో పోచంపల్లి విద్యార్థి ప్రతిభ..

- మూడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ భూదాన్ పోచంపల్లి ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటేందుకు సిద్ధమయ్యాడు. భూదాన్ పోచంపల్లి మండలంలోని పెద్దరావుపల్లి గ్రామానికి చెందిన తప్పెట పవన్ కుమార్ షూటింగ్ క్రీడల్లో వరుస విజయాలు సాధిస్తూ గ్రామానికి, కళాశాలకు మంచి గుర్తింపు తీసుకొస్తున్నాడు.నవంబర్ 5న హైదరాబాద్‌లోని తెల్లాపూర్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 విభాగం 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పోటీల్లో పవన్ కుమార్ ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు. తన ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన పవన్, నవంబర్ 23 నుంచి 26 వరకు గోవాలో నిర్వహించనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఇదే కాకుండా సెప్టెంబర్ నెలలో కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో నిర్వహించిన 17వ సౌత్ జోన్ షూటింగ్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొని ప్రతిభ కనబరిచాడు. తద్వారా నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. మరోవైపు డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఖేలో ఇండియా పోటీల్లో 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికయ్యాడు.ప్రస్తుతం పవన్ కుమార్ పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీజీఏ మొదటి సంవత్సరం



చదువుతున్నాడు. చదువును కొనసాగిస్తూనే షూటింగ్ క్రీడపై ఆసక్తి, పట్టుదలతో సాధన చేస్తూ వరుస విజయాలు అందుకుంటున్నాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పవన్ కుమార్ సాధించిన విజయాల పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

చదువుకు పేదరికం అడ్డుకాకూడదు..

పేద విద్యార్థులకు ఆర్ స్క్వేర్ ఫౌండేషన్ అండ!

25 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజుల ఆర్థిక సహాయం

నడిగూడెం, నవంబర్06 ,ప్రజాజ్యోతి:

పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఆశయంతో ఆర్ స్క్వేర్ ఫౌండేషన్ విద్యార్థులకు అండగా నిలిచింది. నడిగూడెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు పరీక్ష ఫీజుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. ఫౌండేషన్ అధినేత రేపాల రాకేష్ పరీక్ష ఫీజు మొత్తాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణకు అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డంకి కాకూడదని, పేద విద్యార్థులకు విద్యాపరంగా చేయూతనందించాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. విద్యార్థుల చదువుకు తోడ్పాటునందిస్తూ ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, 10వ వార్డు సభ్యుడు గుండు మహేందర్, చిత్తలూరి అనిల్, ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాణాసంచా దుకాణాలు కళకళ...

- భద్రతా నిబంధనలు పాటించడం తప్పనిసరి!

- పండుగ వేళ టపాసుల కొనుగోళ్లకు ప్రజల ఆసక్తి..

- నిబంధనల అమలుపై అధికారుల నిఘా అవసరం

కోదాడ టౌన్,నవంబర్ 06(ప్రజా జ్యోతి)

కోదాడ దీపావళి పండుగ నేపథ్యంలో పట్టణంలో బాణాసంచా దుకాణాలు సందడిగా మారుతున్నాయి. పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు చిన్నారులు, యువత వివిధ రకాల టపాసులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో బాణాసంచా వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేసి విక్రయాలకు సిద్ధమవుతున్నారు.అయితే బాణాసంచా విక్రయాల సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించడం అత్యంత కీలకం. నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన వ్యాపారులే దుకాణాలు నిర్వహించాలి. దుకాణాల వద్ద అగ్నిమాపక పరికరాలు, నీటి సదుపాయం, ఇసుక బకెట్లు అందుబాటులో ఉంచాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దుకాణాల సమీపంలో పొగతాగడం, బహిరంగంగా నిప్పు వెలిగించడం పూర్తిగా నిషేధించాలి.అదేవిధంగా జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ప్రమాదాలకు తావులేకుండా తగిన ఏర్పాట్లు చేయాలి. నిర్ణీత పరిమితికి మించి బాణాసంచా నిల్వ చేయకుండా అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.మరోవైపు ప్రజలు కూడా టపాసులు కొనుగోలు చేసేటప్పుడు నాణ్యత, తయారీ వివరాలు, భద్రతా సూచనలు పరిశీలించాలి. చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చాలి. జనావాసాలకు దూరంగా, బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే టపాసులు కాల్చాలి. పండుగ సంబరాలు ప్రమాదాలకు దారితీయకుండా వ్యాపారులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని పలువురు సూచిస్తున్నారు. ఆనందంగా జరుపుకుందాం.. ఆచితూచి టపాసులు కాలుద్దాం.. భద్రతకు ప్రాధాన్యమిద్దాం!



వంట మనుషులు, నైట్ వాచ్ ఉమెన్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కరివిరాల టీజీఎంఎస్, నడిగూడెం కేజీబీవీలో ఖాళీలు

నడిగూడెం, నవంబర్06, ప్రజా జ్యోతి:

మండలంలోని కరివిరాల టీజీఎంఎస్ బాలికల హాస్టల్‌తో పాటు నడిగూడెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఖాళీగా ఉన్న వంట సిబ్బంది, నైట్ వాచ్ ఉమెన్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి వనం సత్యనారాయణ తెలిపారు.కరివిరాల టీజీఎంఎస్ బాలికల హాస్టల్‌లో రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులు, ఒక నైట్ వాచ్ ఉమెన్ పోస్టు ఖాళీగా ఉన్నాయని, నైట్ వాచ్ ఉమెన్ పోస్టుకు స్థానిక మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నడిగూడెం కేజీబీవీలో రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులు, ఒక హెడ్ కుక్ పోస్టు భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పోస్టులకు స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ సోమవారం లోపు నడిగూడెం మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో సమర్పించాలని మండల విద్యాధికారి వనం సత్యనారాయణ కోరారు.

దీపావళి పండుగ వేద పండితుల నిర్ణయం

నార్కట్ పల్లి, నవంబర్ 6 (ప్రజా జ్యోతి):

దీపావళి పండుగ 7 వ తారీకు 11వ నెల 2026 వ సంవత్సరం శనివారం రోజు రాత్రి తెల్లవారితే, ఎనిమిదవ తారీకు 2026వ సంవత్సరం శనివారం రాత్రి తెల్లవారితే ఎనిమిదవ తారీకు 11వ నెల 2026వ సంవత్సరం ఆదివారం ఉదయం నాలుగు గంటల నుంచి ఉదయం ఆరు గంటల 31 నిమిషాలకు నివాళులు మంగళ హారతులు సాయంత్రం 6 గంటలకు ధనలక్ష్మి పూజలు జరుపుకోవాలని, నార్కట్ పల్లి మండలం మాండ్ర, తిరుమలగిరి, మాధవ ఎడవల్లి, గ్రామపంచాయతీ సూర్య నగర్, రామన్నపేట మండలంలోని ఉత్త టూర్, పిల్లి గూడెం గ్రామంలో ప్రజలకు ఆ గ్రామాల పౌరోహితుడు బ్రహ్మశ్రీ ఉత్తరా పల్లి నరసింహచార్యులు దీపావళి పండుగ ఎలా జరుపుకోవాలని విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



పల్లపు సైదులు, రాంరెడ్డి మృతికి రవీంద్ర కుమార్ సంతాపం

- కమలాపురం, కందుకూరు గ్రామాల్లో

మృతుల కుటుంబాలకు పరామర్శ





దేవరకొండ , నవంబర్ 06,(ప్రజా జ్యోతి) :

దేవరకొండ నియోజకవర్గంలోని కమలాపురం గ్రామానికి చెందిన పల్లపు సైదులు, డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన రాంరెడ్డి మృతిపట్ల దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం కమలాపురం గ్రామంలో పల్లపు సైదులు మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదులు మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అదేవిధంగా కందుకూరు గ్రామంలో నిర్వహించిన రాంరెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ రేపాని ఇద్దయ్య, ఉప సర్పంచ్ బోదసు రాములు, సుదర్శన్, డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, సూరి, వెంగల్ రావు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

అశోక్ లేలాండ్ గ్యారేజ్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చిట్యాల నవంబర్ 6 ప్రజాజ్యోతి



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ పరిధిలో జాతీయ రహదారి 65 పక్కన నానమల మహిపాల్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన అశోక్ లేలాండ్ సర్వీసింగ్, స్పేర్స్, ఆథరైజ్డ్ సర్వీసింగ్ పాయింట్‌ను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సర్వీసింగ్ పాయింట్ ఏర్పాటు చేయడం వల్ల ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులతో పాటు స్థానికంగా ఉన్న లారీలు, ఇతర భారీ వాహనాల యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.వాహనదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, తక్కువ సమయంలో మరమ్మతులు పూర్తి చేసి వినియోగదారుల నమ్మకాన్ని పొందాలని నిర్వాహకులకు సూచించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మహిపాల్ రెడ్డి, ఎండి అభిజిత్ రెడ్డి లను ఎమ్మెల్యే అభినందించారు.వాహనదారులకు నాణ్యమైన సర్వీసింగ్, ఒరిజినల్ స్పేర్ పార్ట్స్ అందుబాటులో ఉంచడంతో పాటు, తక్కువ సమయంలోనే వాహనాల మరమ్మతులు పూర్తి చేసేలా అన్ని సౌకర్యాలు కల్పించామని,ఈ ప్రాంత వాహనదారులు తమ సేవలను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్ర మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, నార్కట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్,అశోక్ లేలాండ్ సర్వీసింగ్ పాయింట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి,పలువురు నాయకులు, సర్వీసింగ్ పాయింట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు లో ఉర్సు ఉత్సవాలు

- పాల్గొన్న గొంగిడి సునిత మహేందర్ రెడ్డి

ఆలేరు నవంబర్ 6 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బీజనీ మధు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆలేరు బైపాస్‌లోని దర్గా వద్ద ఉర్సు కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి , పట్టణ బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

చింతలపాలెం, నవంబర్ 6

(ప్రజాజ్యోతి) :



దీపావళి పండుగ సందర్భంగా చింతలపాలెం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 8న చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమానికి ఎస్సై పి. పరమేష్, సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి ప్రారంభకులుగా హాజరుకానున్నారు. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.6,000, రెండో బహుమతిగా రూ.4,000, మూడో బహుమతిగా రూ.2,000 నగదు పారితోషికంతో పాటు షీల్డులు అందజేయనున్నారు. మండలంలోని క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఫ్రెండ్స్ యూత్ నిర్వాహకులు కోరారు.

పిల్లల ఆశలు.. ఆకాంక్షలపై ఆరా

- సంతోషకర, బాధాకర అనుభవాలపై విద్యార్థుల నుంచి అభిప్రాయాల సేకరణ

- మూడు గ్రామాల్లో 'లిజనింగ్ టు చిల్డ్రన్' కార్యక్రమం

- 136 మంది విద్యార్థుల భాగస్వామ్యం

చింతలపాలెం, నవంబర్ 6 (ప్రజా జ్యోతి) :

పిల్లల మనసులోని భావాలు, సమస్యలు, ఆకాంక్షలను తెలుసుకునేందుకు 'లిజనింగ్ టు చిల్డ్రన్' (ఎల్‌టీసీ) కార్యక్రమాన్ని శుక్రవారం చింతలపాలెం మండలంలోని మూడు గ్రామాల్లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యునిసెఫ్ సహకారంతో చేపట్టిన చైల్డ్ ప్రొటెక్షన్ సిస్టమ్ స్ట్రెంతెనింగ్ (సీపీఎస్ఎస్) కార్యక్రమంలో భాగంగా చింతలపాలెం, దొండపాడు, గుడిమల్కాపురం ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తమ జీవితాల్లో చోటుచేసుకున్న సంతోషకరమైన, బాధాకరమైన సంఘటనలు, అనుభవాలను రాయించి వారి అభిప్రాయాలను సేకరించారు. అలాగే తమకు తెలిసిన సురక్షిత, అసురక్షిత ప్రదేశాలను గుర్తించడం, వాటిపై అవగాహనను తెలుసుకునేలా ప్రత్యేక టాస్కులు నిర్వహించారు. భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగడానికి, తమ లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం, సదుపాయాలు అవసరమో రాతపూర్వకంగా అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెంలో 60, దొండపాడులో 60 , గుడిమల్కాపురంలో 16 బాలబాలికలు కలిపి మొత్తం 136 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లలు ఎలాంటి ఒత్తిడి, ఇతరుల ప్రభావం లేకుండా తమ మనసులోని మాటలను స్వేచ్ఛగా వెల్లడించేలా అవకాశం కల్పించారు. సేకరించిన అభిప్రాయాలు, సూచనలు జిల్లా బాలల రక్షణ, భద్రతతో పాటు సురక్షిత పేరెంటింగ్ ప్రణాళిక రూపకల్పనకు ఉపయోగపడనున్నాయి. పిల్లల సమస్యలను గుర్తించి వారి హక్కులు, రక్షణ, సంక్షేమానికి మెరుగైన చర్యలు



చేపట్టడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పి. సైదులు, అనిత, ప్రవీణ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు సీహెచ్. ప్రశాంతి, ఎస్‌కే మస్తాన్‌బీ, సరిత, శైలజ, విజయలక్ష్మి, సీఆర్‌పీ నాగయ్య ఆశా కార్యకర్తలు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

అతివేగానికి అడ్డుకట్ట

బుల్లెట్ సీజ్.. ఇద్దరిపై కేసు

వలిగొండ నవంబర్ 06(ప్రజా జ్యోతి న్యూస్)

పట్టణంలో అతివేగంగా, నిర్లక్ష్యంగా బుల్లెట్ నడుపుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించిన ఇద్దరిపై వలిగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. సైలెన్సర్ తొలగించి అధిక శబ్దాలు చేస్తూ, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించేలా నడిపిన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను నవంబర్ 5న సీజ్ చేశారు. వాహనాన్ని న్యాయస్థానంలో డిపాజిట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదకరంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వార్డు అభివృద్ధికి కృషి

రామన్నపేట నవంబర్ 6 (ప్రజా జ్యోతి)

రామన్నపేటలోపట్టణ పట్టణ కేంద్రంలోని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఉపసర్పంచ్ మోటి రమేష్, 7వ వార్డు సభ్యురాలు ఊట్కూరి భారతమ్మ భగవంతం తెలిపారు. ఏడవ వార్డులో శుక్రవారం డ్రైనేజీ





నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శేఖర్, మోట్ మహేష్, కొమ్ము రామస్వామి, ఎండి.అస్వర్ , నకిరేకంటి సుదర్శన్, గొరిగే శేఖర్, మహ్మద్ జమీర్, బొడ్డు సాలయ్య, ఎండి. అక్రమ్, నోముల ప్రవీణ్,ఉట్కూరి శ్రీను, కక్కిరేణి రవీందర్ తదితరులు పాల్గొనారు.

ఆలేరు విద్యుత్ ఏఈ మణికంఠ కి సన్మానం

ఆలేరు నవంబర్ 6(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల విద్యుత్ ఏఈ మణికంఠ ని శుక్రవారం లైన్మెన్లు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ,శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సబ్సిడీ పేరుతో రైతులకు కుచ్చుటోపీ..!

నాసిరకం రోటవేటర్ల పంపిణీపై రైతుల ఆగ్రహం

యారో ఫామ్స్ రోటవేటర్ అసలు ధర ఎంత? ప్రభుత్వ సబ్సిడీ ఎంత? అధికారులు-

-కంపెనీల మధ్య కుమ్మక్కు ఆరోపణలు.. సమగ్ర విచారణకు రైతుల డిమాండ్

దేవరకొండ, నవంబర్ 06, (ప్రజా జ్యోతి) :

వ్యవసాయాన్ని ప్రోత్సహించి రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ సబ్సిడీ పథకమే కొందరు అధికారుల నిర్లక్ష్యం, కంపెనీల వ్యవహారశైలితో రైతులకు శాపంగా మారిందనే ఆరోపణలు దేవరకొండ నియోజకవర్గంలో వెల్లువెత్తుతున్నాయి. ఎస్ఎంఏఎం పథకం కింద సబ్సిడీపై పంపిణీ చేసిన యారో ఫామ్స్ రోటవేటర్లు నాసిరకంగా ఉండటంతో రైతులు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కో రైతు నుంచి రూ.65 వేల నుంచి రూ.75 వేల వరకు డిపాజిట్లు వసూలు చేసి, నాణ్యత లేని యంత్రాలను అంటగట్టారని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన పాత యంత్రాలకు రంగులు వేసి, కంపెనీ లేబుళ్లు అంటించి కొత్తవిగా పంపిణీ చేశారని పేర్కొంటున్నారు. తొలుత యంత్రాల నాణ్యత, రూపురేఖలపై అనుమానంతో రైతులు వాటిని తీసుకోవడానికి నిరాకరించగా, తిరిగి రంగులు వేసి లేబుళ్లు అతికించి పంపిణీ చేశారని ఆరోపిస్తున్నారు. యంత్రాలను తీసుకోకపోతే డిపాజిట్ డీడీలు తిరిగి రావని, ఇతరులకు కేటాయిస్తామని చెప్పి బలవంతంగా పంపిణీ చేశారని బాధితులు వాపోతున్నారు.





వాడిన కొద్ది రోజులకే మరమ్మతుల బాట పట్టిన యంత్రాలు

పంపిణీ చేసిన రోటవేటర్లను పొలాల్లో వినియోగించిన కొద్ది రోజులకే బ్లేడ్లు విరిగిపోవడం, రంగు ఊడిపోవడం, ఆయిల్ సీల్స్ లీకేజీ వంటి సమస్యలు తలెత్తాయని రైతులు చెబుతున్నారు. దీంతో వ్యవసాయ పనులకు పనికిరాకుండా పోయిన యంత్రాలను పక్కన పెట్టుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 25 నుంచి 30 మంది రైతులు ఈ వ్యవహారంతో తీవ్రంగా నష్టపోయినట్లు చెబుతున్నారు.

ఫిర్యాదులు చేసినా స్పందన కరువు!

తమకు జరిగిన అన్యాయంపై స్థానిక వ్యవసాయ అధికారుల నుంచి రాష్ట్ర సచివాలయంలోని వ్యవసాయ శాఖ మంత్రి పేషీ, ఉన్నతాధికారుల వరకు ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు న్యాయం జరగలేదని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. మండల, జిల్లా స్థాయి అధికారులు స్పందించకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యం ఉందా? కంపెనీలతో కుమ్మక్కయ్యారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

రోటవేటర్ అసలు ధర ఎంత? సబ్సిడీ ఎంత?

యారో ఫామ్స్ రోటవేటర్ అసలు మార్కెట్ ధర ఎంత? ప్రభుత్వం ఒక్కో యంత్రానికి ఎంత సబ్సిడీ అందిస్తోంది? రైతుల నుంచి వసూలు చేసిన డిపాజిట్ మొత్తం ఎంత? సరఫరా చేసిన యంత్రాల నాణ్యతను ఎవరు పరిశీలించారు? నాసిరకం పరికరాలకు అనుమతులు ఎలా ఇచ్చారు? అనే ప్రశ్నలు ఇప్పుడు రైతాంగంలో చర్చనీయాంశంగా మారాయి.అధికారులు, కంపెనీ ప్రతినిధుల మధ్య ఏవైనా అక్రమ లావాదేవీలు జరిగాయా? క్విడ్ ప్రోకో వ్యవహారం ఉందా? అనే ఆరోపణలపైనా విచారణ జరపాలని రైతులు కోరుతున్నారు. రాబోయే 2026--27 ఆర్థిక సంవత్సరంలోనైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఉన్నతా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని, బాధిత రైతులకు నాణ్యమైన యంత్రాలు అందించడంతో పాటు నష్టపోయిన వారికి న్యాయం చేయాలని, బాధ్యులుగా తేలిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవరకొండ నియోజకవర్గ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఉస్మాన్ బిన్ అల్ హాజరీ ప్రయాణిస్తున్న బస్సుపై దాడిని తీవ్రంగా ఖండించిన ఎండీ ఇస్తియాక్

భువనగిరి,నవంబర్ 6 (ప్రజాజ్యోతి)

ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని తిరిగి బస్సులో వస్తున్న,హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉస్మాన్ బిన్ మొహమ్మద్ అల్ హాజ్రి ప్రయాణిస్తున్న బస్సుపై కామారెడ్డి టెక్రీలియల్ బ్రిడ్జి వద్ద కొందరు,దుండగులు దాడి చేసి,బస్సు అద్దాలను ధ్వంసం చేయడాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ కాంగ్రెస్ నాయకుడు ఎండీ ఇస్తియాక్ తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య దేశంలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనే నాయకులపై ఇలాంటి దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని ఆయన అన్నారు.ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాదయాత్రను విజయవంతం చేయాలి

- రాష్ట్ర కార్యదర్శి పసల ప్రసన్న

ఆలేరు నవంబర్ 6 (ప్రజా జ్యోతి)

బీసీ రాజ్యాధికార సాధన కోసం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార పాదయాత్ర నవంబర్ 8 9 10 11 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలోని 6 మండలాల్లో కొనసాగుతుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి పసల ప్రసన్న పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాదయాత్ర ద్వారా బీసీల హక్కులు, రాజకీయ ప్రతినిధ్యానం , రాజ్యాధికార సాధన వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు. బీసీ రాజ్యాధికార సాధన కోసం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న పాదయాత్రలో పార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ సంఘాల నాయకులు మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కోదాడ నియోజకవర్గంలో 219 మందికి కల్యాణలక్ష్మి

షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన
- ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి
- ఐదు మండలాలకు చెందిన 219 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- పేదింటి ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థిక భరోసా









కోదాడ టౌన్,నవంబర్ 6 (ప్రజా జ్యోతి):

పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 219 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకుండా ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు

కోదాడ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన మొత్తం 219 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.
కోదాడ మండలం: 70 మంది,మునగాల మండలం: 62 మంది
చిలుకూరు మండలం: 40 మంది,అనంతగిరి మండలం: 24 మంది
నడిగూడెం మండలం: 23 మంది,మొత్తం: 219 మంది లబ్ధిదారులు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మద్యపానంపై ఉక్కుపాదం

ఇద్దరిపై కేసు నమోదు

వలిగొండ నవంబర్ 06(ప్రజా జ్యోతి న్యూస్):



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వలిగొండ పోలీసులు హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాలు, పాడుబడిన వెంచర్లలో మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో గురువారం పట్టణ శివారులోని పాడుబడిన వెంచర్‌లో మద్యం సేవిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేశారు. బహిరంగ మద్యపానానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల దాడులు
రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

ఆలేరు నవంబర్ 6 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మోటకొండూర్ గ్రామానికి చెందిన నల్ల నరేష్ మరియు నారి సురేష్‌లకు చెందిన రెండు ట్రాక్టర్లను మోటకొండూర్ పోలీసులు పట్టుకుని, వాటిని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ట్రాక్టర్ డ్రైవర్లు మరియు యజమానులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణా సహా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

నల్లగొండ రైతు సంఘం మహాసభల బహిరంగ సభను విజయవంతం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు పిలుపు

మఠంపల్లి నవంబర్ 6 (ప్రజా జ్యోతి)



సిపిఎం మఠంపల్లి మండల కమిటీ సమావేశం ఎస్. జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ ఆదివారం నల్లగొండ పట్టణంలో నిర్వహించే ఆల్ ఇండియా రైతు సంఘం మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మఠంపల్లి మండలం నుంచి రైతులు, కార్మికులు, కర్షకులు, పార్టీ సభ్యులు, యువజన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతులోనూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, నాయకులు పాశం వెంకటనారాయణ, రేపాకుల మురళి, మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, మండల కమిటీ సభ్యులు ఎస్.కె. సైదులు, కె. వెంకట్ రెడ్డి, పొడిచెట్టి రాము, కె. వెంకటేశ్వర్లు, ఎన్. లక్ష్మమ్మ, ఎస్. సీతక్క తదితరులు పాల్గొన్నారు.

కుక్కలదాడిలో 15 మేకపిల్లలు మృత్యువాత

చిట్యాల నవంబర్ 6ప్రజా జ్యోతి

చిట్యాల మండలం ఆరేగూడెం గ్రామానికి చెందిన అక్రూరి సత్తయ్య మేకలను గురువారం రాత్రి రోజువారిగా మేకల పాకలో తోలాడు అనంతరం రోజువారిగా ఉదయం వచ్చి చూసేసరికి 15 మేకపిల్లలు చనిపోయి ఉండడంతో వాటిని గమనిస్తె కుక్కల కాట్లు ఉండడంతో ఆశ్చర్యానికి గురయ్యాడుఈ ఘటనలో తనకు సుమారు రూ.1 లక్ష రూపాయలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.మేకల పెంపకమే తన జీవనాధారమని, అప్పులు చేసి మేకపిల్లలను కొనుగోలు చేశానని, ఇప్పుడు అంతా కోల్పోయానని సత్తయ్య కన్నీటిపర్యంతమయ్యాడు.బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని, గ్రామంలో వీధి కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.12.94 లక్షలు

మఠంపల్లి, నవంబర్ 6 (ప్రజా జ్యోతి)



మఠంపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన అధికారులు, ధర్మకర్తలు, దేవాదాయ శాఖ పర్యవేక్షకుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు.జూలై 29 నుంచి నవంబర్ 6 వరకు 98 రోజులకు గాను సాధారణ హుండీ ద్వారా రూ.12,18,386,అన్నదాన హుండీ ద్వారా రూ.76,000 కలిపి మొత్తం రూ.12,94,386 ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు.ఈ హుండీ లెక్కింపులో శ్రీ సాయి సేవా సంఘానికి చెందిన 70 మంది సభ్యులతో పాటు దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


ప్రియా డైరీ పాలకేంద్రం ప్రారంభం

ఆలేరు నవంబర్ 6 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామపంచాయతీ పరిధిలో మెయిన్ రోడ్డు మీద ప్రియా డైరీ పాల కేంద్రం ను గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, రాఘవపురం మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్ , మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో రాఘవపురం ఉపసర్పంచ్ మద్దెల నరేష్, పరిధి సంతోష్, కరిక మల్లేష్, కర్రె అనిల్ కొలనుపాక గ్రామ వార్డ్ మెంబర్ మల్గ సత్తయ్య రాగం కరుణాకర్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప మాలధారణ చేసిన - ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి!



హాలియా,నవంబర్6(ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ అయ్యప్ప స్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి మాలధారణ చేసి భక్తిశ్రద్ధలతో దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా అయ్యప్ప స్వామి మాలను ధరించి స్వామివారి అనుగ్రహం కోసం మండల దీక్షను చేపట్టారు.అయ్యప్ప స్వామిపై అచంచలమైన భక్తి విశ్వాసాలతో దీక్షను ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి,దీక్షా కాలమంతా స్వామివారు నిర్దేశించిన నియమ నిష్ఠలను,ఆచార సంప్రదాయాలను పాటించనున్నారు.భక్తి, క్రమశిక్షణ,సమానత్వం, సేవాభావం వంటి అయ్యప్ప స్వామి బోధించిన సద్గుణాలను ఆచరిస్తూ ఆధ్యాత్మిక జీవనాన్ని కొనసాగించనున్నారు.ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం,నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో నిరంతరం నిమగ్నమై ఉండే ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి,మరోవైపు ఆధ్యాత్మిక చింతనకు ప్రాధాన్యతనిస్తూ అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

చరిత్రలో నిలిచి పోయేలా రాష్ట్రంలో ఇరిగేషన్ పనులు చేపడతాం

- పేదోళ్ళ సొంతింటి కల సహకారం చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

- జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

- డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ కృషి అభినందనీయం - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిర్యాలగూడలో 565 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ



మిర్యాలగూడ, నవంబర్ 06,(ప్రజాజ్యోతి)

తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర చరిత్రలో నిలబడిపోయే ఇరిగేషన్ పనులు చేపడుతున్నామని రాష్ట్ర నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణం సమీపంలోని తుంగ పహాడ్ వద్ద 33 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 565 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ తమ 5 సంవత్సరాల పాలనలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో గోల్డెన్ పీరియడ్ గా మిగిలిపోతుందన్నారు. తమ హయాంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ,మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు సాగు నీరు అందించే డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేస్తామని, మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తుమ్మిడిహట్టి ప్రాజెక్టు పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్న ఆశా భావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. జిల్లాలోని బస్వాపూర్, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, తోపుచర్ల, కేశవాపూర్, కొండ్రపోలు, దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తామన్నారు.దామరచర్ల మండలం శాంతి నగర్,రావుల పెంట వాగులపై ఒక్కొక్కటి 9 కోట్ల రూపాయల వ్యయంతో చెక్ డ్యాములను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.వజీరాబాద్ మేజర్ లైనింగ్ పనులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.తాము



అధికారంలోకి వచ్చాక నాణ్యమైన సన్న బియ్యంఇస్తున్నామని, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడం లో భాగంగా రాష్ట్రంలో గత 3 సంవత్సరాలలో మొదటి విడత 4 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని,2 వ విడత కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన 3600 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన 1000 ఇండ్లను పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని కలెక్టర్ తో కోరారు. ఎస్ ఎల్ బి సి పూర్తయితే , గ్రావిటీ పై నీళ్లు ఇవ్వవచ్చన్నారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేయాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రానివారు నిరాశ పడవద్దని, విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని, వచ్చే విడతలో మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో పెద్ద ఎత్తున భారీ ఇందిరమ్మ ఇండ్ల కాలనీ చేపట్టి అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. తుంగపహాడ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో తన ఎంపీ నిధులనుండి గ్రంథాలయం, ఓపెన్ జిమ్ ను మంజూరు చేస్తున్నట్లు ఎంపీ ప్రకటించారు. అలాగే దామరచర్ల-రాజగట్టు అండర్ పాస్ మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 7 ఎకరాల 24 గుంటల స్థలంలో 24 బ్లాకుల్లో 560 ఇండ్లను మిర్యాల గూడ సమీపంలోని తుంగపాడు వద్ద నిర్మించి పేదలకు ఇవ్వడంతో వారి సొంత ఇంటి కల



నెరవేరిందని అన్నారు. నూతనంగా ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పార్కు , విద్యుత్తు, దేవాలయం వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని ,పేద ప్రజలు కావలసిన సౌకర్యాలతో పూర్తిస్థాయిలో కాలనీని ఏర్పాటు చేశామన్నారు. సుమారు 33 కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ కాలనీకి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసామని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ ప్రారంభం తో పాటు, మిర్యాలగూడలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తహసిల్దార్ కార్యాలయాల పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించినమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహనిర్మాణ శాఖ పిడి లోకి లాల్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, సర్పంచ్ మంగమ్మ గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష, డివిజన్, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం మంత్రులు, శాసనమండలి చైర్మన్ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ఉత్తర్వులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా "మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి" గోడపత్రికను ఆవిష్కరించారు.

వ్యక్తిగత విమర్శలు శాంతిభద్రతలకు విఘాతం..

- కుల, మత వైషమ్యాలు సమాజానికి హానికరం.. - పౌరులు అప్రమత్తంగా ఉండాలి..

- వ్యక్తిగత దూషణలు వద్దు,.సామాజిక ఐక్యతే ముఖ్యం..

- కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ గౌరవించాలి..

- రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు,

- ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు



నల్గొండ నవంబర్ 6,(ప్రజా జ్యోతి):

సమాజంలో గుర్తింపు కలిగిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు, దూషణలు చేయడం సరికాదని, అలాంటి చర్యలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉందని రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు.కుల, మతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం సమాజానికి హానికరమని, దేశ ఐక్యత, ప్రగతి, ప్రజాస్వామ్య పరిరక్షణకు అవి అడ్డంకిగా మారుతాయని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో కులమత వైషమ్యాలు సృష్టించే వారి పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతి కులం, మతం వారు తమ అభివృద్ధి కోసం కృషి చేయడం, హక్కుల కోసం పోరాడటం తప్పుకాదని, ఇతరులను కించపరచడం, తక్కువ చేసి మాట్లాడటం సరైన విధానం కాదన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాన్ని కాపాడుకుంటూ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ గౌరవించాలని పిలుపునిచ్చారు. ప్రజలు కులమత అంశాలకే పరిమితం కాకుండా హక్కులు, అభివృద్ధి, వైద్యం, ఉద్యోగాలు, అవినీతి నిర్మూలనపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పారదర్శక పాలన కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ కమిషన్లు, అథారిటీల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, అవినీతి నిర్మూలనలో ప్రభుత్వంతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. నకిరేకల్‌కు విచ్చేసిన డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లుకు సమాచార హక్కు వికాస సమితి నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ అందిస్తున్న సేవలపై విస్తృత ప్రచారం చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గందమల్ల జయంత్, జిల్లా అధ్యక్షులు బైరి సైదులుగౌడ్, పంచిక మహేష్ పాల్గొన్నారు.

